25న ఉపరాష్ట్రపతి రాక .. కృషి విజ్ఞాన కేందాద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కౌడిపల్లి



ఉపరాష్ట్రపతి కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఈ నెల 25వ తేదిన పర్యటించనున్న నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఇందులో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శివారులోని గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి రానున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

సత్యనారాయణను పరామర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-సంగారెడ్డి



మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ జర్నలిస్టు ఆర్. సత్యనారాయణ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఈ విషయం తెల్సుకుని శనివారం సంగారెడ్డిలోని ఆయన నివాసంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి జి. జయరాజ్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, అతిమేల మానిక్, ఎం. నర్సింలు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.



నర్సాపూర్ అర్బన్ పార్కును.. ఎకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేస్తాం





అటవీ అందాలను తిలకించిన మంత్రి

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ శ్రీమతి కొండా సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పరిచి పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెంచి ఈ పార్కుకు ఆదాయం పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పార్కు అభివృద్ధి చేసేందుకు డిపి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ అర్బన్ పార్కును ఎకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేలా పగడ్బందీగా చర్యలు చేపడతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. అర్బన్ ఫారెస్ట్ పార్కులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎఫ్ఓ జోజీ, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఫారెస్ట్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. సంబంధిత వివరాలను డీఎఫ్ఓ జోజిని అడిగి తెలుసుకున్నారు

నర్సాపూర్ అడవికి మంచి చరిత్ర ఉందని నిజాం కాలం నుంచి ప్రాముఖ్యత చెందిన అటవీ సంపద మెదక్ జిల్లాలో ఉందన్నారు, పర్యాటకులకు కనువిందు చేసేలా పార్కు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 4,300 ఎకరాలలో మెదక్ జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నరసాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆఫీసర్స్ గెస్ట్ హౌస్ పర్యాటకుల కాటేజీలు రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజ్, వసతులు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ పార్కులో చెక్ డామ్స్, రాక్ ఫీల్ డాం, 50 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

685 మీటర్ల ట్రెక్కింగ్, 700 మీటర్ల సైక్లింగ్, 50 వేల లీటర్ల వాటర్ సంప్ నిర్మాణం, ప్లాస్టిక్ రహితంగా పార్కు రూపుదిద్దుకోవడం, పార్కులో పిల్లలు ఆడుకోవడం కొరకు సౌకర్యాలు, మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. మెయిన్ గేట్ ప్లాజా, వాచ్ టవర్ నిర్మాణం సెమీ ప్లాంటేషన్ సెమీ మెకానికల్ 10 ఎకరాలు, ప్లాంటేషన్ లేబర్ ఇంటెన్సివ్ 15 ఎకరాలు అర్బన్ పార్క్ ఏరియా కింద 42 ఎకరాలు, జీజీపి ప్లాంటేషన్ 10 ఎకరాలు, యూత్ బేరింగ్ ప్లాంటేషన్ నాలుగు ఎకరాలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొడక్షన్ టెక్చర్ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రతి ఫారెస్ట్ ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆలోచనకనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు

పర్యాటకులకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ గొప్పతనమని కొనియాడారు. అటవీ , దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో టూరిజం టెంపుల్ టూరిజం అభివృద్ధి దిశగా జిల్లాను ప్రథమ స్థానం నిలుపుతామన్నారు. నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఆదాయ వ్యయాల గురించి వివరిస్తూ 153 లక్షల 98,000 ఆదాయం సమకూరగా పార్కు అభివృద్ధికి 35 లక్షలు ఖర్చుపెట్టగా రూ.18 లక్షలు నిల్వ ఉన్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 1,12,000 మంది పర్యాటకులు సందర్శించారని అధికారులు వెల్లడించారని చెప్పారు కాటేజీ నిర్మాణం చేపట్టినట్లయితే పర్యాటకులు సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.

హైదరాబాద్ బొటానికల్ గార్డెన్ మాదిరిగా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును అభివృద్ధి చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు ఈ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ప్రకృతి రమణీయత, వృక్ష సంపద, పక్షులు జంతువులు పర్యాటకులను కనువిందు చేస్తాయన్నారు. పార్కులో సదుపాయాలు మెరుగుపరిచి పర్యాటకుల సంఖ్య పెంచి ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించడమే ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి నిర్మాణం ఆవుల రాజిరెడ్డి, మాజీ మంత్రి వెంట ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎఫ్ ఆర్వో అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

గాజిరెడ్డిపల్లి శివారులో చిరుత సంచారం

నవతెలంగాణ-హవేలిఘనపూర్



చిరుత పేరు చెబితేనే వణుకుపుడుతుంది. అలాంటిది ఒంటరిగా ఉన్న వ్యక్తి ముందు నుంచి వెళితే చెమటలు పట్టాల్సిందే.అదే ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఎదురైంది. బైక్ పై విధులకు వెళ్తుండగా సడెన్‌గా రోడ్డు దాటుతున్న చిరుతను చూసి ఒక్క సారిగా షాక్‌కు గురైన ఘటన హవేలీ ఘనపూర్ మండలం గాజిరెడ్డి పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో శనివారం జరిగింది. మెదక్ పట్టణంకు చెందిన ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి గాజిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు ఎప్పటిలాగే ఒంటరిగా బైక్ పై వెళ్తుండగా గాజిరెడ్డిపల్లి శివారులో సడెన్‌గా కొంత దూరంలో రోడ్డు దాటున్న చిరుతను గమనించి అక్కడే ఆగిపోయాడు. పలుసార్లు ఆయా గ్రామాల ప్రజలు చిరుత సమాచారం ఫారెస్ట్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన వంకాయల సాయిలు లేక దూడను శనివారం తెల్లవారుజామున వ్యవసాయ పొలం కాడ గుడిసెలో చిరుత దాడి చేసి లేక దూడను చంపివేయడంతో ఫారెస్ట్ అధికారులు వచ్చి పరిశీలించారు. అటవీ శాఖ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలు చిరుత పులులు సంచరిస్తున్నాయని తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులను బంధించాలని తెలిపారు. రాత్రిపూట అడవి ప్రాంతం నుంచి వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

సమాజంలో పెద్దలను గౌరవించాలి

నవ తెలంగాణ-కొండపాక



సమాజంలో పెద్దలందరినీ గౌరవించాలని రాష్ట్ర అటవీ శాఖ అధికారి రామలింగం అన్నారు . కొండపాకలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పెంచిన మెనూ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక మానసిక ధృఢత్వం పెంచడం కోసం కామన్ డైట్ మెనూ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శారీరక మానసిక ధృఢత్వం ఉంటేనే చదువుపై శ్రద్ధ కలుగుతుందని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందివ్వాలని మెనూ చార్జీలు పెంచిందన్నారు. గురుకులాలు అనేటివి ఒక దేవాలయం లాంటివని క్రమశిక్షణ సంస్కారం వినయం గౌరవం సమాజంలో ఎలా ఉండాలో అనే విషయాలను అన్నింటిని నేర్పుతుందని వాటన్నింటినీ నేర్చుకుని మంచి పౌరులుగా తయారు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివప్రసాద్ తదితరులు మాట్లాడారు. అలాగే దుద్దెడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు మెనూ లాంచింగ్ చేయగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తహసీల్దార్ దిలీప్ నాయక్ లాంచింగ్ చేశారు చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ మెనూ లాంచింగ్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్, ఎంపీఓ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీమంత్రి హరీశ్‌రావు రాక

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాలీ పరిధిలోని ఐలాపూర్‌లో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ ముగింపు వేడుకల కార్యక్రమానికి మాజీమంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్టు బీఆర్ఎస్ నేత మాణిక్ యాదవ్ తెలిపారు. శనివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఫైనల్ పోటీలతో పాటు విజేతలకు రూ.లక్ష నగదు బహుమతి ట్రోఫీలు అందజేస్తామ న్నారు. నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ లీడర్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ కౌన్సిలర్లు ఏనుగు కవితా శ్రీనివాస్ రెడ్డి, బిజిలి రాజు, నవనీత జగదీష్, చంద్రకళ గోపాల్, కో-ఆప్షన్ సభ్యులు యూనిస్, పలువురు స్థానిక బీఆర్ఎస్ యువ నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా వసతి గృహాలను పరిశీలించిన ఎంఈఓ

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాల, బాలుర వసతి గృహాలను మండల విద్యాధికారి దశరథ్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు బాగున్నాయా లేదా.. నిత్యవసర వస్తువులు భద్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం పరిశీలించి.. పరిసరాలు శుభ్రంగా ఉన్నాయన్నారు. అనంతరం విద్యా ర్థులతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనం పెడుతు న్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నారన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వార్డెన్ క్రికెట్ కిట్లు, వాలీబాల్ లాంటి ఆట వస్తువులను అం దజేశారు. విద్యలో ముందంజలో ఉండాలని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకొని చక్కగా చదువు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవి, విద్యార్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మండల విద్యాధి కారి కుమార స్వామి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన నూతన డైట్ మెనూను ఆయన ప్రారంభించా రు. కేజీబీవీ ఇబ్బందికి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు.

అన్నంపెట్టే రైతన్న చేతులకు బేడీలు సరికాదు

నవతెలంగాణ-గుమ్మడిదల



అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు వేయడం సబబు కాదని.. కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల అనుసరిస్తున్న తీరు దారుణమని బీఆర్ఎ స్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు బేడీ లు వేయడం పట్ల ఆయన స్పందిస్తూ.. మం డల కేంద్రంలోని సీజీఆర్ ట్రస్ట్ కార్యా లయం లో శనివారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లా డారు. రైతులను ఉగ్రవాదుల్లాగా చేతులకు బేడీలు వేసి న్యాయస్థానానికి తీసుకురావడం ఎంతవరకు సమంజ సమ న్నారు. గుండెనొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్ల వేయడం దారుణమని, రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి ఇది నిదర్శన మని ఆరోపించారు. హీర్యా నాయక్‌కు గుండెల్లో నొప్పి వస్తే వైద్య సహాయం అందించడంలో ప్రభు త్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. ఆసుపత్రికి తరలించే సమయంలో.. తీవ్రవాదుల మాదిరిగా బేడీలను వేసి ఆస్పత్రికి తరలించడం దేశానికి సిగ్గు చేటన్నారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వం అనుస రిస్తున్న తీరు దారుణమన్నారు. వెంటనే లగచర్ల రైతులకు రేవంత్ సర్కార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిమ్ముల దేవేందర్ రెడ్డి, అమ్మగారి సదానంద రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, నలతోరి యాదగిరి, అల్క సాయికుమార్ తదితరులున్నారు.

సీపీఐ(ఎం) మహాసభల వాల్‌పోస్టర్ విడుదల

నవతెలంగాణ-కంది



జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండల కేంద్రంలో శనివారం విడుదల చేశారు. అంతకుముందు ఇంటింటికి విరాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు నర్సిములు మాట్లాడుతూ.. మండలంలో అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని.. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల స్థలాల కింద ఇవ్వాలన్నారు. మండలంలో రెండు చోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం జరిగినప్పటికీ నిజమైన పేదలకు ఇవ్వకుండా ఇండ్లు ఉన్న వారికే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు అద్దె కట్టలేని దీనస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సర్వేలు నిర్వహించడం మంచిదేనని.. పేదలను ముందుగా ఎంపిక చేసి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నారు. అనర్హులకు ఇస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, శేఖర్, సుజాత, సిహెచ్ నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-సదాశివపేట



సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ ఆధ్వర్యంలో శ్రీ సాయి హాస్పిటల్ సౌజన్యంతో పీఎస్ఎంఎల్ కాలనీలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కాలనీ ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ మాట్లాడుతూ.. పాలక వర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. సింగూరు జలాలను జిల్లా ప్రజలకు సాగుకు, తాగుకు ఇవ్వాలని మెతుకు సీమ పోరుబాట పేరుతో 1400 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు. సదాశివపేట ప్రాంతానికి సింగూరు కుడి కాల్వ ద్వారా సాగుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో పేదల ఇళ్ల స్థలాల కోసం పార్టీ అలుపెరుగని పోరా టాలు నిర్వహించిం దన్నారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహిస్తే పోలీస్ కేసుల పెట్టి నాయకులను జైలుకు పంపా రన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని నిర్బంధాలు వచ్చినా పార్టీ పోరా ట ఫలితంగానే పట్టణంలో డబల్‌బెడ్ రూమ్‌లో ఇల్లు మంజూరయ్యాయన్నారు. పీఎస్ఎంఎల్ కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపునకు మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సత్యనారాయణ గౌడ్, పార్టీ నాయకులు మల్లేశం, అనిల్, శ్రీనివాస్, యాదవ్ రెడ్డి, అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, పోలీసుల పైన కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమాయకుల నడిరోడ్డుపై హత్యలు, దళితుల లాకప్ డెత్ జరిగినప్పుడు మాట్లాడని కేటీఆర్.. ఒక సినీ హీరో అరెస్టుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసు వ్యవస్థ పైనే మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి మండిపడ్డారు. పటాన్‌చెరు పట్టణంలో శనివారం జరిగిన సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ.. హైద్రాబాద్‌లోని సంధ్య సినిమా థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు మరొకరు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారన్నారు. ఈ క్రమంలోనే సినీ హీరో అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం జరిగిందని, పోలీసులు చట్టానికి ఎవరూ అతీతులు కారన్నారు. ఈ విషయంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దురహంకారం, పోలీసుల అతిచర్య అని మాట్లాడడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి, పోలీసుల పైన చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు రతన్ సింగ్, ప్రభాకర్, ఈశ్వర్, రాజు నాయక్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర 4వ మహాసభల విజయవంతానికి విరాళాల సేకరణ

నవతెలంగాణ-మెదక్ టౌన్



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా శనివారం మెదక్ పట్టణంలోని 1, 6వ వార్డులలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర 4వ మహాసభల విజయవంతానికి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ం) మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగి, నిరంతరం పేదల, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. మెదక్ జిల్లాకు మంజీరా జలాలు, సాగు, త్రాగునీరు ఇవ్వాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) పోరాడిందన్నారు. జిల్లాలో పోడు భూములు, ధరణి సమస్యలు, ఇతర భూ సమస్యలు కార్మికుల కనీస వేతనాల గురించి సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, రోడ్లు, కాళేశ్వరం కాలువల నిర్మాణం హైవేలో భూములు కోల్పోయిన నిర్వాసితుల రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారా నికి నిత్యం ముందుండి పోరాడుతుందన్నారు. మొదటి సారిగా ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పట్టణంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల దాకా హాజరవుతారన్నారు. కావున ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం)కు ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. మల్లేశం, బి. బసవరాజు, కె. మల్లేషం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, అజయ్, నాయకులు దుర్గ, రామవ్వ ప్రమీల, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించడమే లక్ష్యం

మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-హత్నూర



ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. మండల కేంద్రమైన హత్నూరలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని న్యూ కామన్ డైట్ మెనూ కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొట్టమొదటసారిగా కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేస్తుందని కార్పోరేట్ కళాశాలకు దీటుగా గురుకుల పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సహపంకి భోజనం చేశారు.

గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పై ఆగ్రహం..

అంబేద్కర్ కళాశాలలో భోజనానికి అవసరపడే వస్తువుల స్టోరేజ్ రూములను మంత్రి పరిశీలించారు. వంటలకు ఉపయోగించే కిరాణం వస్తువు ప్యాకెట్లు నాణ్యత లేవని వెంటనే సంబంధిత ల్యాబ్ కు పంపియాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ సీఈవో స్వప్న, ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తాసిల్దార్ దావుద్ హైమద్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గం ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత సత్యం, నాయకులు రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కర్రె కృష్ణ, మణిదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-చౌటకూర్ : జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాయిలు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో చర్చించి.. ప్రజలు, రైతాంగం, కార్మికుల స్థితిగతులపై చర్చి జరిపి రాబోయే కాలంలో ప్రజా పోరా టాలకు రూపకల్పన చేసి వాటి అనుగుణంగా పార్టీ పనిచే స్తుందన్నారు. ఈ మహాసభల జయప్రదానికి కార్మికులు,రైతులు, ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, మండల కార్యదర్శి నాగభూషణం, నాయకులు సత్యం, వెంకటేష్, బిక్షపతి, వీరయ్య,నాగయ్య పాల్గొన్నారు.

ఖాజిపల్లిలో సీపీఐ(ఎం)మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జిన్నారం /ఐడీఏ బొల్లారం

సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) నాల్గో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాజీపల్లిలోని టీబీడీసీ పరిశ్రమ వద్ద మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కర్షక, కార్మిక వర్గాలకు సంబంధించిన అనేక అంశాలపై ఈ మహాసభల్లో లోతైనా చర్చ జరపనున్నట్టు చెప్పారు. కర్షకులు కార్మికులు మహిళలు యువకులు, విద్యార్థులు ప్రజలు అన్ని వర్గాల సంక్షేమానికి సంబంధించి రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల మార్గాలు అన్ని వర్గాల శ్రేయస్సును ఉద్దేశించి జరిపే వివిధ కార్యక్రమాలపై శ్రేయోదాయకమైన చర్చలుంటాయన్నారు. పెద్ద ఎత్తున జయప్రదం చేసేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శ్రీరాములు, రాజు, ప్రభాకర్, రాములు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. సిద్దిపేట పట్టణంలోనీ టీటీసీ భవనంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా 4వ మహాసభ జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటిపల్లి సదాకర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022 విద్యుత్తు సవరణ బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం తన అధికార బలంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థలన్నిటిని ప్రయివేటుకరించి కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని కుట్ర చేస్తుందని దీన్ని సీఐటీయూ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యుత్ సంస్థలు ప్రయివేటీకరణ అయితే విద్యుత్ ఉత్పత్తి కుంటూబడిపోతుందని విద్యుత్తు సక్రమంగా అందదన్నారు. గృహవినియోగ దారులకు, రైతులకు ఇచ్చే క్రాస్ సబ్సిడీ రద్దు అవుతుందన్నారు. విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకి ఉద్యోగ భద్రత ఉండకుండా కనీసం పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు అందకుండా పోతాయని, జీతాలు రాకుండా ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. కాబట్టి విద్యుత్తు రంగాన్ని ప్రయివేటీకరణ కాకుండా దాన్ని అడ్డుకోవడం కోసం రాబోయే కాలంలో విద్యుత్ సంస్థలోని కార్మిక వర్గం అన్ని వదిలిపెట్టి సంస్థ ప్రయోజనాల కోసం ఐక్యంగా విశాల ఉద్యమాన్ని నిర్మించాలని అందుకు ప్రజల మద్దతు కూడగట్టాలని కోరారు. ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ ఇవ్వాలని ఓ అండ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందు జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్ జండా విష్కరణ చేశారు. ఈ సమామావేశంలో జిల్లా కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సదాకర్, ఉపాధ్యక్షులు కాటం మధు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పారి రవి కుమార్, జిల్లా ఆఫీస్ బేరెర్స్ తదితరులున్నారు.

ఇష్టారీతిగా పరిశ్రమ వ్యర్థాల పారబోత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమకు సంబంధించిన ఘన వ్యర్థాలను ట్రాక్టర్‌ల్లో ఎక్కడ పడితే అక్కడికి తరలిస్తున్నారు. పరిశ్రమ వ్యర్థాలను ఆయా పరిశ్రమల వారు రాంకీ సంస్థకు తరలించాల్సి ఉన్నా.. వ్యయప్రయాసలు కానుండటంతో స్థానికంగా ఉన్న కొంతమంది పరిశ్రమ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారబోసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వ్యర్థాలను పారబోసే పరిశ్రమల పైన, పారబోస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్వీ అధ్యక్షులు

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్వీ అధ్యక్షులు క్రాంతి శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఇతర రంగాల వారి సమస్యలను ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై కేసీఆర్‌తో చర్చిస్తానని ఆమె తెలిపినట్టు బీఆర్ఎస్వి నాయకులు అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు సాయి, వర్షి, సునీల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జైపాల్‌రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్‌ను బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అబ్దుల్ బషీర్, పాండు,బి శ్రీను, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో నేడు (ఆదివారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అర్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు, చెట్ల తొలగింపు చేస్తున్న తెలిపారు. కాబట్టి ప్రజలు సహకరించాలని కోరారు.

గురుకుల పాఠశాలల్లో యూనిఫామ్ డైట్ కార్యక్రమం

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని ఆయా గురుకుల పాఠశాలల్లో యూనిఫామ్ డైట్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. మండలంలోని బుదేరాలో గల సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో కార్యక్రమాన్ని ఎంపీడీవో హరినందన్ రావు, లింగంపల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రత్యేక అధికారి రామాచారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి తిని.. భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు సురభి చైతన్య, మాధవి అధికారులు రమణాచారి యూసుఫ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను ఎంపీడీవో రాజశేఖర్ శనివా రం ఆకస్మికంగా పరిశీలించారు. హాస్ట ల్లో భోజనం తిని చూశారు. బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్‌లో భోజన కాస్మోటిక్, డైట్, మెస్ చార్జీల ప్రభుత్వం పెంచిందన్నారు. వంటగది, భోజనశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలన్నారు. వంటల్లో నాణ్యతా ప్రమాణాలు వండించాలన్నారు.

కరసగుత్తి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో డైట్ మెనూ ప్రారంభం

నవతెలంగాణ-మనూర్



నాగల్గిద్దా మండలం లోని కరసగుత్తి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో స్పెషల్ ఆఫీసర్ బలరాం, ఎంపీడీఓ మహేష్‌రావ్‌లు శనివారం డైట్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం డైట్ మెనూను ప్రవేశ పెట్టిందన్నారు. పరిసరాలను శుభ్రం చేయాలని.. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పిల్లలతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇంద్రజా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు గాంధీనగర్‌లో మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీరోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆరూర్ బాలమణి రత్నం, మైలారం యాదగిరి, వీరేశం, విష్ణు,ఘోష్, ఏఈ కిష్టయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో యూనిఫాం, డైట్ మెనూ ప్రోగ్రాం

నవతెలంగాణ-కంది



మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో యూనిఫాం, డైట్ మెనూ ప్రోగ్రాంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంది తహసీల్దార్ విజయలక్ష్మి హాజరయ్యారు. విద్యార్థులకు టిఫిన్స్, మీల్స్ తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో పాటు అధికారులు కూడా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూ కామన్ డైట్ మెను ఇంప్లిమెంటేషన్ ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో న్యూ కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్‌ను ఏపీఎం వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. తరగతి గదులు, వసతి గృహాలు, పాఠశాల వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నీటి వసతి అందించాలన్నారు. మంచిగా చదువుకుని వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ తహసీల్దార్

నవతెలంగాణ-రాయికోడ్



మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెనూ పెంచడం జరిగిందన్నారు. హాస్టల్లో సక్రమంగా భోజన వసతి కల్పిస్తున్నారా లేదా అని విద్యా ర్థులతో ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ సిబ్బంది సుధాకర్, హాస్టల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలిక- పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఏటా ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవూజ, పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 5138 కేసులు పరిష్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జి. భవాని చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసుల్లో ఇరువర్గాలు లోక్‌అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్రిమినల్ కాంపౌండేల్ కేసులు 4656, సివిల్ కేసులు 11, మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు 16, రూ.99,66,000, ప్రీ లిటిగేషన్ కేసులు 03, బ్యాంకు రికవరీ కేసులు 266, రూ.1,90,11,500, సైబర్ క్రైమ్ కేసులు 103, రూ.10,43,343,భూసేకరణ కేసులు 11, రూ.14,66,68,025, విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు 72, రూ.2,00,000, మొత్తం కేసులు 5138 పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి కే. జయంతి, జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్,ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్, మూడోఅదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు ఎక్సైజ్ కోర్టు పి.తేజశ్రీ, సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ ప్రభుధాన్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, సంగారెడ్డి కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అసమ్మతి' ప్రజాస్వామ్యానికి జీవనాడి

నవతెలంగాణ-పటాన్‌చెరు





ప్రశ్నించడం ప్రజల హక్కు అని, అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాధారం అని ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామీ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని మీడియా స్టడీస్, ఆంగ్లం-ఇతర భాషల విభాగాల ఆధ్వర్యంలో 'అసమ్మతి, సంభాషణ: ప్రజాస్వామ్య సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యత' అనే అంశంపై శనివారం ఆమె అతిథ్య ఉపన్యా సం చేశారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో అసమ్మతి యొక్క కీలక పాత్రపై తన అభిప్రాయాలు, దృక్పథాలను వెల్లడించారు. ప్రస్తుత సామాజిక-రాజకీయ దృశ్యాన్ని ప్రశ్నించడం యొక్క ఆవశ్యక తను ఆమె నొక్కి చెప్పారు. దైహిక సమస్యలతో విభేదించడానికి, విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ప్రజలకు స్వేచ్ఛ స్థలం ఉందా అని ఆలోచిం చాలని కోరారు. ప్రైవేటు యాజమాన్యంలో మీడియా ఏకీక రణ భయంకరమైన ధోరణిని ఆమె ప్రముఖంగా ప్రస్తావి స్తూ, ఇది తరచుగా అట్టడుగు స్వరాలను నిశ్శబ్దం చేస్తోందంటూ ఆవేదన వెలిబుచ్చారు. అసమ్మతి రచయితలు, మేధా వులను 'అర్బన్ నక్సల్స్' లేదా 'జాతి వ్యతిరేకులు' అని ముద్ర వేసే సమ స్యాత్మక ధోరణిని కూడా డాక్టర్ కందసామి ప్రస్తా వించారు. కార్పొరేట్ అభివృద్ధి, వనరుల దోపిడీపై రాజ్యం దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. భిన్నాభిప్రాయాలకు సమాజం ఎలా విలువ ఇస్తుం దో పునః పరిశీలన చేయాలని పిలుపునిచ్చారు. గీతం ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ సయంతన్ మండల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం చివరన డాక్టర్ కందసామి తన పదునైన పద్యం 'రేపు ఎవరో మిమ్మల్ని అరెస్టు చేస్తారు' ఆమె ప్రసంగంలోని అంశాలను లోతుగా ప్రతిధ్వ నింపజేసింది. సమాజంలో విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో ఇటువంటి చర్చల ప్రాముఖ్యత ఉంద ంటూ డాక్టర్ శ్రుతీష్ చేసిన వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఇందులో పాల్గొన్నవారు మానవ హక్కులు, భిన్నాభిప్రాయాల ఆవశ్యకత, ప్రజాసంభాషణను రూపొందించడంలో మీడియాపాత్ర గురించి అవగాహనను పునరుద్ధరించుకున్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని ఎంపీడీవో కార్యాలయంలో యూనియన్ సంగారెడ్డి డివిజన్ అధ్యక్షుడు ఎస్.రాజు గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. యూనియన్‌లో ఉన్న నాయకులు గానీ సభ్యులు గాని ఎక్కడ నిరాశ చెందకుండా మళ్లీ మన యూనియన్‌ను పునర్నిర్మించుకుందామన్నారు. సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు అలాంటి చైతన్యం రావాలని ఆకాంక్షించారు. 2006లో ఏర్పడ్డ యూనియన్ అని ఉమ్మడి రాష్ట్రంలో విలువల తోటి ఒక చైతన్య వరంగా మన జర్నలిస్టులకు హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. భవిష్యత్తు పునర్నిర్మాణం కోసం సంఘ నిర్మాణానికి ఏకతాటిపై ఐక్యంగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా కొన్ని సమస్య ఇళ్లస్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై పోరాడి సాధించుకుందామన్నారు. జర్నలిస్టులపై దాడులు కూడా జరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాండు, సంగారెడ్డి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రాజు గౌడ్, రాజు, సభ్యులు దండు ప్రభు, శోకత్, బాల్‌రాజ్, శరత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-సదాశివపేట



ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. రెండో శనివారం కూడా సెలవు దినం ఇవ్వకుండా సదాశివపేటలో కొన్ని ప్రయివేటు పాఠశాలలు నడిపిస్తున్నారని.. ఆ స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజులను దండుకోవడం కోసం ప్రైవేటు స్కూల్స్ హాలిడే రోజున కూడా నడిపించడం దుర్మార్గమన్నారు. విద్యా అధికారులకు ఈ విషయం తెలిసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా మండల విద్యాధికారి ఎందుకు పర్యవేక్షించడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో తరగతి గదిలో విద్యుత్ మీటర్లు విద్యార్థులకు అందేలా తక్కువ ఎత్తులో ఉన్నాయని.. ఇది విద్యార్థులకు ఎల్లవేళలా ప్రమాదమే అన్నారు. అలాగే తరగతి గదిలో ఇరుకుగా విద్యార్థులను కూర్చోబెట్టి యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. కాబట్టి ఆ యజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కుచట్టానికి విరుద్ధంగా నడుస్తున్నపాఠశాలను డీఈఓ వెంటనే విజిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం మల్లేశం, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పాలనలో పంచాయతీలు అస్తవ్యస్తం..

నవతెలంగాణ-న్యాల్‌కల్



ప్రత్యేక అధికారుల పాలనలో మండలంలోని రేజింతల్, మెటల్ కుంటతో పాటు పలు గ్రామ పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రేజింతల్‌లో కొన్నాళ్లుగా పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతుకు నోచుకోక.. దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు చెల్లించడం లేదని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. నెలల తరబడి గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరోపక్క జీతాలు చెల్లించడంలేదని మిషన్ భగీరథ కార్మికుల నిరసన తెలుపుతున్న విషయం విధితమే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. పంచాయతీల పాలనపై దృష్టి సారించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

న్యూ కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహం, సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్లో న్యూ కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్‌ను ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తితో కలిసి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి శనివారం ప్రారంభించారు. తరగతి గదులు, వసతి గృహాలు, పాఠశాల వంటగదిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నీటి వసతి అందించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను, మంచి అలవాట్లను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావా లన్నారు. ముఖ్యంగా తమ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇటీవలే డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్టు గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల తహసీల్దార్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తహేర్ మండల అధ్యక్షులు,గుండెరావు పాటిల్, శంకర్ ముదిరాజ్, కిషన్ నాయక్, అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మెనూ పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. బూచనేల్లి గ్రామ పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్‌లో మండల ప్రత్యేక అధికారి బిక్షపతి పాల్గొని విద్యార్థులకు మెనూ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రూపీన, రాములు జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీ శ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రతాప్‌రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-అమీన్‌పూర్



ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో దుకాణ సముదాయాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బీరంగూడలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పలు దుకాణాదారులకు రూ.6వేలు జరిమానా విధించారు. 25 కేజీల ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు వ్యాపారులు, దుకాణదారులు సహకరించా లన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల ప్రాణకోటికి ముప్పుగా మారుతుందని తెలిపారు. పర్యావరణానికి పెనుప్రమాదంగా మారిన ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో ఊహించని అనర్థాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శశికుమార్, శానిటేషన్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-సదాశివపేట

మంత్రి వర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గంజ్ మార్కెట్‌లో జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణలో మాదిగలకు అదనంగా 2 మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. వర్గీకరణ చేయక పోవడంతో మాదిగ, మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. వర్గీకరణ వ్యతిరేకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అండదండలు అందిస్తూ వర్గీకరణ జరగకుండా కాలయాపన చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. జనవరి 27 లోపు ఎస్సీ వర్గీకరణ మీద ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకోకపోతే.. వేయి గొంతులు లక్ష డప్పులతో సచివాలయం ముందున్న అంబే ద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డు మీదుగా ట్యాంకుబండు చుట్టు మాదిగల కవాతు నిర్వహిస్తామ మన్నారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ.. ఈనెల 19న మాదిగ విద్యార్థుల ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం సిద్దిపేటలో జరగనుందని.. ఆ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. అధిక సంఖ్యలో మాదిగ ఉప కులాల విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ,గందగల్ల ప్రసాద్ మాది గ, ముక్కగల్ల కవిత మాదిగ, కుమ్మరి పల్లవి మహాజన్, మోహన్ మాదిగ, ప్రసాద్ మాదిగ, సతీష్ మాదిగ,జనార్ధన్ మాదిగ, శివ కుమార్ మాదిగ,యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకులంలో నూతన డైట్ మెనూ ప్రారంభం

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలోని గిరిజన గురుకులంలో శనివారం ప్రభుత్వం విడుదల చేసిన నూతన డైట్ మెనూ ఎంపీఓ రాజ్ కుమార్, ఎంఈఓ కుమారస్వామి, ఇన్చార్జ్ వెస్ ప్రిన్సిపల్ వెంకటయ్యలు ప్రారంభించారు. మెస్ చార్జీలు ప్రభుత్వం పెంచడం పట్ల విద్యార్థులు పలువురు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులం అధ్యాపకగణం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం నారాయణపూర్ గ్రామంలో ఉన్న బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంతకుముందు కిచెన్ షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలతో పాటు 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

భోజన ఫీజులు పెంచడం పట్ల హర్షం



నవతెలంగాణ-టేక్మాల్

భోజన ఫీజులు పెంచడం హర్షించదగ్గ విషయమని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం ఫేక్ మాల్ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం చాలీచాలని మెస్ చార్జీలు ఇవ్వడంతో బాలికలు పోషకాహారంతో ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఆరోగ్య తెలంగాణగా మార్చడం కోసం రేవంత్ సర్కార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, కమిటీ సిఫారసు మేరకు డబ్బులు మంజూరు చేశారన్నారు. విద్యార్థులకు పౌష్టికారాన్ని అందించాలని హాస్టల్ వార్డెన్ లలితా భాయ్‌ని ఆదేశించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన కల్చరల్ ప్రోగ్రామ్ తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయం అంటే నాకు ప్రాణం

- మైనార్టీ జిల్లా అధికారిగా కొనసాగుతున్న గిరిజన బిడ్డ.
- తినడానికితిండి లేకున్నా.. కష్టపడి చదువుకున్నాను.
- ఎంత కష్టం వచ్చిన నిలబడి..
- అంచలంచెలుగా ఎదిగిన జమ్లా
- పంచాయతీ కార్యదర్శి నుంచి మైనారిటీ జిల్లా అధికారిగా పదోన్నతి



నవతెలంగాణ-మెదక్

ఒక అధికారి 30 సంవత్సరాల క్రితం తినడానికి తినలేకుండా ప్రతిరోజు ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి చదువుకుని నేడు జిల్లా అధికారిగా అంచలంచెలుగా ఎదిగాడు. కష్టపడి చదువుకొని ఉన్నత స్థానంలో నిలిచాడు. ఆయనే మెదక్ జిల్లా మైనార్టీ అధికారి జమ్లా నాయక్ .నాయక్‌పై ఆయన కుటుంబంపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

గిరిజన కుటుంబంలో జన్మించి మారుమూల ప్రాంతంలో తండాలోని కుటుంబంలో తినడానికి తిండి లేకున్నా చదువుకుంటే జీవితం బాగుపడుతుందని పెద్దల మాటకు ఎదురు చెప్పకుండా శిరసా వహించి ప్రతిరోజు ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి సమీపంలో స్కూలు లేకున్నా మొక్కవోని గుండె ధైర్యంతో పట్టుదల విడవకుండా. ముందుకు సాగి నిత్యం ఆరు కిలోమీటర్లు నడక సాగించి చెట్లు గుట్టలు దాటి సిరిపురంలోని ఉన్నత పాఠశాలలో చదువుకుని విలేజ్ సెక్రటరీగా ఉద్యోగం సాధించి నాటి నుంచి నేటి వరకు జిల్లా అధికారిగా క్రమం తప్పకుండా విధులు నిర్వహించి లబ్ధిదారులకు రుణాలు అందించి తనకంటూ ఒక మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి జమ్లా నాయక్. ఆయన చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉన్నతాధికారులు అవార్డులు, రివార్డులతో సత్కరించారు. నేటికీ తాను ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వాన్ని కలిగిన వ్యక్తి జమ్లా నాయక్. నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తూ ముందుకు సాగుతూనే ఉన్నారు. నిత్యం కార్యాలయంలో ఒక్క ఫైలు పెండింగ్ పెట్టకుండా అర్హులకు పథకాలు చేరవేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. 'నవతెలంగాణ' ఆయనతో ఒక్కసారి మాట్లాడి ఆయన చేసిన సేవలను గుర్తించి, ఆయన పడిన కష్టం ఆయన మాటల్లో విందాం.

కౌడిపల్లి, నర్సాపూర్ సమీపంలోని ఇబ్రహీం బాదులో జన్మించిన ఆయన 1989లో తల్లిదండ్రులకు మూడవ సంతనంగా జన్మించారు. కిషన్ హరియా, జములు, బాబు, మోహన్ లతోపాటు ఆయన కూడా జన్మించారు. తల్లిదండ్రులు తాను జిల్లా స్థాయి అధికారిగా కొనసాగుతున్న వ్యవసాయంపై ఉన్న మక్కువతో నేటికీ పొలంలో సర్వం అన్ని పనులు తానే చేసుకుంటానని చెప్పడం పట్ల తనకున్న తగ్గింపు తత్వాన్ని అర్థం చేసుకోవచ్చు. 85 సంవత్సరాల వయసులోనూ వ్యవసాయం చేశానని చెప్పడం విశేషం. ఆ కుటుంబంలో ఒక తమ్ముడు శాస్త్రవేత్తగా ఎదిగాడని, ఒక అన్న ఒక తమ్ముడు వ్యవసాయం చేస్తుండగా తాను ఉద్యోగం చేస్తున్నాని తెలిపారు. తన పిల్లలు ముగ్గురు ఉన్నత స్థానంలో బీటెక్ ఇంజనీరింగ్ చదువుతున్నట్లు చెప్పారు. ఏడాది కాలంలో తాను రిటైర్మెంట్ కాబోతున్నట్లు రిటర్మెంట్ తర్వాత తనకున్న వ్యవసాయ భూమిలో సేద్యం చేసుకుంటూ జీవితాన్ని గడుపుతానన్నారు. తన తండ్రి చనిపోయినా తల్లి మాత్రం ఇంకా నేటికీ జీవించే ఉందని చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏడుపాయలను పర్యాటక కేంద్రంగా మారుస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-పాపన్నపేట

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల పుణ్య క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం ఆయన వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఏడుపాయల అభివృద్ధి కోసం నిధులు మంజూరి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరామన్నారు. ఏడుపాయలను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తా మన్నారు. భక్తులకు అవసరమైనన్ని సత్రాలు నిర్మిస్తామని చెప్పారు. డ్రైనేజి వ్యవస్థ, రోడ్లు, త్రాగు నీరు, ఘనపురం ప్రాజెక్టు ఆధునికీకరణ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పార్శి నర్సింలు, ఇంద్రసేనా రెడ్డి, భరత్రెడ్డి పాల్గొన్నారు.

సమీకృత హాస్టల్‌లో నూతన డైట్ మెనూ ప్రారంభం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని సమీకృత బాలుర వసతి గృహములో తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మీ నూతన డైట్ మెనూను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూతో పాటు కాస్మెటిక్ చార్జీల కార్యక్రమంలో తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మి హాజరయ్యారు. దాదాపు 80 మంది విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొని నూతన మెనూ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అధికారి లింగేశ్వర్, వసతి గృహ సంక్షేమ అధికారి జనార్దన్, మండల గిర్దావర్ ప్రేమ్ పాల్గొన్నారు.

హెల్ప్ డెస్క్‌ద్వారా ప్రజావాణి నిర్వహిస్తాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

ఈనెల 15;16వ తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో సోమవారం ప్రజావాణికి వచ్చే ప్రజలందరూ తమ దరఖాస్తులను హెల్ప్ డెస్క్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ కోరారు. ఈ విషయంలో ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షాక్‌తో మృత్యువాతకు గురైన గేదె



నవతెలంగాణ-పాపన్నపేట

విద్యుత్ షాక్‌తో గేదే మృతి చెందిన ఘటన పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మెతుకు వేణు గేదే నాగ్సాన్‌పల్లి గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్‌ను తాకి మృత్యువాతకు గురైంది. అప్పు తెచ్చి కొన్నానని, కుటుంబ పోషణ కోల్పోయామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేదె విలువ సుమారు రూ.95 వేల వరకు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి సహాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ -వెల్దుర్తి

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎంతో ఉపయోగపడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మాసాయిపేట మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన మంతూరి యాదగిరి (35) రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన యాదగిరి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉండడంతో విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ 90000 విలువగల చెక్కును కుటుంబ సభ్యులకు శనివారం నర్సాపూర్‌లోఅందజేశారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికురాలి మృతి



నవతెలంగాణ-మనోహరాబాద్

పరిశ్రమలో కూలీ పనికి వెలుతున్న కార్మికురాలిని వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ మండలంలోని రామాయిపల్లి గ్రామంలో జరిగింది. మృతురాలి బంధువులు పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం మండలంలోని రామాయిపల్లి గ్రామానికి చెందిన కటికల రేణుక (38) గ్రామ శివారులోని ఇండస్ మెడికేర్ పరిశ్రమలో రోజు వారి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. కాగా ప్రతి రోజు లాగే శనివారం ఫస్ట్ షిఫ్ట్ ఉదయం 6 గంటలకు ఉండడంతో తెల్లవారు ఝామున 5.40 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లినట్టు తెలిపారు. కాగా పరిశ్రమకు వెలుతున్న క్రమంలో జాతీయ రహదారిని దాటుతుండగా అదే గ్రామానికి చెందిన అలిబాద సందీప్ అనే వ్యక్తి మేడ్చల్ వైపు నుంచి తూప్రాన్ వైపు వస్తూ అతి వేగంగా అజాగ్రత్తగా బైక్‌ను నడుపుతూ రోడ్డు దాటుతున్న కార్మికురాలు రేణకను అతివేగంతో ఢీకొట్టినట్టు తెలిపారు. దాంతో రేణుకకు తీవ్రగాయాలు కాగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు తెలిపినట్టు తెలిపారు. అతివేగంగా అజాగ్రత్తగా బైక్‌ను నడిపి కార్మికురాలు రేణుక మృతికి కారణమైన సందీప్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బి.తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర ఏసు (45) మృతి చెందాడు. మృతడు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 10న జీవితంపై విరక్తి చెంది ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన బంధువులు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈ నెల 12న మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను మండలంలోని కాళ్ళాకల్ గ్రామంలోని అనంతగిరి మహారాజ్ ఆశ్రమంలోని దత్తాత్రేయ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం దత్త జయంతి వేడుకలలో బాగంగా ఉదయం ఆరుగంగటలకు స్వామి అభిశేఖం, 9 గంటలకు హెూమం, 12 గంటలకు ధ్వజారోహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్ దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా కాళ్ళాకల్ గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మాసభలను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సాపూర్

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు 4వ రాష్ట్ర మహాసభల సంధర్భంగా నర్సాపూర్‌లో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగి, నిరంతరం పేదల, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. ప్రజాస్వామ్యం, లౌక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. మెదక్ జిల్లాకు మంజీరా జలాలు, సాగు, త్రాగునీరు ఇవ్వాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) పోరాడిందన్నారు. జిల్లాలో పోడు భూములు, ధరణి సమస్యలు, ఇతర భూ సమస్యలు కార్మికుల కనీస వేతనాల గురించి పోరాడుతుందన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, రోడ్లు, కాళేశ్వరం కాలువల నిర్మాణం హైవేలో భూములు కోల్పోయిన నిర్వాసితుల రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిత్యం ముందుండి పోరాడుతుందన్నారు. మొదటిసారిగా ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 తేదీల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలు మూలల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల వరకు హాజరవుతారన్నారు. కావున ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) పార్టీకి 4వ మహాసభలు జయప్రదం చేయాలని, మహాసభల కోసం ప్రజలు ఆదరించి విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో నూతన భోజన పట్టిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీవితానికి సరిపడే విద్య నైపుణ్యాన్ని అందించే విద్యాలయాలు గురుకుల పాఠశాలలను ఆమె గుర్తు చేశారు. విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆమె సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ శ్రీరాయ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. రోజువారీగా విద్యుత్‌తో పాటు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డిసిపి శిల్పావళి, ఆర్డిఓ మైపాల్, మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బాలాజీ, ఉపాధ్యా యులు కృష్ణ, కిషోర్, రవి, వెంకటేశ్వర్లు, విద్యా కుమారి, సంతోష్ కుమార్, రామలింగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై దృష్టి సారించాలి

- మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ -మెదక్

విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై దృష్టి సారించాలని మెదక్ ఎమ్మెల్యే మన్నెంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుణాత్మక విద్యతో విద్య పరిశుద్ధత కూడిన మెనూ అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు తో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం అన్నారు. ఎనిమిది ఏ సంవత్సరం తర్వాత డైట్ చార్జీలు 16 సంవత్సరాల తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు విద్యార్థుల ఇష్టాలకు అనుగుణంగా మెనూ రూపొందించడం జరిగిందని చెప్పారు విద్యార్థులు చదువుపై దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు ఆపకూడదని ఆయన కోరారు విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. శనివారం, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గుణాత్మక విద్య నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా విద్యను అందించాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

చదువుతో పాటు ఇతర రంగాల్లో దృష్టి పెట్టాలి

- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చైతన్యకుమార్



నవతెలంగాణ-కౌడిపల్లి

విద్యార్థులకు చదువుతో పాటు ఇతర రంగాల్లో దృష్టి పెట్టాలని హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చైతన్యకుమార్ పేర్కొన్నారు. శనివారం మండలం తునికి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో నిరుపేద విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంపు చేయడం జరిగిందన్నారు. అనంతరం క్లాస్ రూములను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బెస్ట్ అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చట్టాలను అతిక్రమించకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువే దైవంగా విద్యను పొందినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా డైట్, కాస్మోటిక్ చార్జీల విడుదలను ప్రారంభించడం గర్వకారమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన వారికి విద్యను అందించి పోటీ తత్వం ఉండేలా విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు బాగా చదివి క్రీడలు, విద్య పట్ల శ్రద్ధ చూపుతారన్నారు. గత 8 సంవత్సరాలలో పెరగని డైట్ చార్జీలు, పదహారేళ్ల నుంచి పెరగని కాస్మోటిక్ చార్జీలు పెంచడం వల్ల గ్రామీణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంతో ప్రయోగం అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వంపై 470 కోట్ల భారం పడుతుందన్నారు. దీంతో 8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి చేకూరుతున్నారని తెలిపారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని పేద విద్యార్థులు స్వీకరించి జీవితంలో ఒక గోల్‌తో ముందుకు వెళ్లాలని తెలిపారు. కౌడిపల్లి లోని ఎస్టీ గురుకులంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ డైట్ , కాస్మెటిక్ చార్జీల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఫన్నీ డిఎల్‌పిఓ సాయిబాబా, తహశీల్దార్ ఆంజనేయులు, ప్రిన్సిపల్ హరిబాబు, ఫణిందర్, వార్డెన్ జయరాజ్, లక్ష్మణ్, ఎస్సై రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

తెలంగాణలో విద్యాభివృద్ధే లక్ష్యం

- ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్ : ప్రభుత్వ గురుకుల సంక్షేమ హస్టల్లలోని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని అలాగే మంచి విద్యాబోధనతో పాటు మంచి మార్కులను సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ హస్టల్ల విద్యార్థులకు కొత్త మెనూను ప్రకటించారని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హస్టల్లలోని విద్యార్థులకు కొత్త మెనూను ప్రకటించడంపై ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా విద్యార్థులకు బలవర్ధకమైన భోజనాన్ని అందించాలనే కనీస ఆలోచన కూడా చేయలేదన్నారు. విద్యార్థులు మంచి భోజనం చేస్తేనే వారు ఆరోగ్యంగా ఉంటారని దాంతో వారు చదివిన చదువు వారి కూడా చాలా అర్థం చేసుకుని మంచి మార్కులను సాధించి ఉన్నత స్థానాలకు చేరుకుంటాంన్నారు. సంక్షేమ హస్టల్లలోని విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం నెలలో రెండు సార్లు మటన్‌తో పాటు నాలుగు సార్లు చికెన్ అందించనున్నారని దాంతో విద్యార్థులు దృఢత్వం పెరుగు తుందని ఆరోగ్యంగా ఉంటేనే ఆలోచాన శక్తి పెరుగుతుందని దాంతో పాటు మైండ్ పదునుగా తయాపైతుం దని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ హస్టల్ల అభివృద్ధికి పాటుపడుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ హస్టల్లలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి భోదనను అందించాలని సూచించారు. హస్టల్ల విద్యార్థులలో మంచి మేదోశక్తిని పెంచడమే లక్ష్యమని దాంతో ప్రతి హస్టల్లలో విద్యార్థులు టెన్ జీపీఏను సాధించి రాష్ట్రానికి తల్లిదండ్రేలకు మంచి పేరును తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ప్రతి చిన్న పిల్లల ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి మంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన అన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ హస్టల్లలో కొత్త కాస్మోటిక్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నందుకు హస్టటల్లలోని విద్యార్థులు ఆనందంగా ఉన్నారని దాంతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, హస్టల్ల నుండే విద్యాభివృద్ధి జరగాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు.

గ్రూప్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశాం

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలో నిర్వహించే గ్రూప్ టు పరీక్షకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెలిపారు. మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 5885 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు హాజరవుతు న్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసామ న్నారు. మౌలిక వసతులు బయో మెట్రిక్ పరికరాలు సిబ్బందికి తగిన సూచనలు సూచన చేయడం జరిగిం దన్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయో మెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదిలోని బెంచీలపై అతికించిన హాల్ టికెట్లను చాలా అత్యంతజాగ్రత్తగా చూడాలని సూచించారు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొ న్నారు. బ్లాక్ బోర్డ్ పై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల సూచనలు చేశారు. అభ్యర్థులు తికమక పడకుండా పరీక్ష కేంద్రాన్ని సూచించే విధంగా ఫ్లెక్సీ బ్యానర్ లను సరియైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని, పరీక్షలు రాసే అభ్యర్థులందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

నవతెలంగాణ-పాపన్నపేట: ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని డీఎల్పీఓ సురేష్ బాబు సూచించారు. శనివారం కామన్ డైట్ లాంచింగ్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాపన్నపేటలోని కేజీబివి, సాంఘీక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వార్డెన్‌తో మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల మెస్ ఛార్జీలు పెంచిందన్నారు. వార్డెన్లు వంట,పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కమిటీ సభ్యులు నిరంతర తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలని తెలిపారు. ముఖ్యంగా భోజనం చేసే ముందు చేతులు శుభ్రపరుచుకునే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట పంచాయతీ కార్యదర్శి నయీం, పంచాయతీ సిబ్బంది, టీచర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

మేకలపై కత్తులతో దుండగుల దాడి

నవతెలంగాణ-చిన్న శంకరంపేట: మేకల కొట్టంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు కత్తులతో మేకలపై దాడి చేశారు. ఒక మేక రక్తస్రావంతో మృతిచెందగా మరొక మేక ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఘటన మండలంలోని ఎస్ కొండాపూర్ మధిరే పేడ గడ్డలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ప్యాట గడ్డ నివాసి గొల్ల ముత్యాలుకు చెందిన మేకలను ప్రతిరోజు మేకల కొట్టంలోకి తోలి తిన్న తర్వాత రాత్రి కొట్టంలో కాపలా పడుకునేవాడు. అతనికి రెండు మూడు రోజుల నుంచి జ్వరం రావడంతో దావఖానలో చూపించు కొని అత్తగారి ఇంటి వద్ద ఉండిపోయాడు. అదను చూసిన దొంగలు మేకల కొట్టంలో అర్ధరాత్రి దూరి ఒక మేకను కత్తితో గొంతులో పొడిచి వేశాడు. మేక మృత్యువాత పడగా మరో మేకను కత్తితో దాడి చేయగా, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. మెయిన్ రోడ్డు పక్కన మేకల కొట్టం ఉండడంతో అటువైపు వెళుతున్న వాహనాల శబ్దం రావడంతో దుండగులు పారిపోయి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.దుండగులు మేకలను టార్గెట్ చేసి ఇంకా ఎన్ని మేకలను చంపేవారోనని స్థానికులు కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే కొట్టంలో నుంచి మేకలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పశు వైద్యులు ఘటనా స్థలంలో చనిపోయిన మేకలను పోస్టుమార్టం చేశారు. కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ మేకల మందపై దాడి చేసిన దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు

మంత్రి కొండా సురేఖను కలిసిన మాసాయిపేట ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ -వెల్దుర్తి

మాసాయిపేట మండలాన్ని సంపూర్ణ మండలంగా ప్రకటించి గెజిట్ జారీ చేసినం దుకు మాసాయిపేట మండల ప్రజా ప్రతినిధు లు మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. తాజా మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదిరే శ్రీకాంత్ నాగిరెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మాసాపేట అధ్యక్షులు గుండారం శ్రీనివాస్, వార్డ్ మెంబర్ జగదీష్ గౌడ్, పసుల వెంకటి, పంజా వెంకట్, కామిండ్ల శ్రీను, పసుల లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు శనివారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కొండా సురేఖ కలిసి శుభాకాంక్షలు తెలిపి ధన్యవాదాలు చేశారు. మాసాయిపేట మండల ప్రజలు మీకు రుణపడి ఉంటామన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలిఘనపూర్

ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. హవేలిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పిడుగు పెంటయ్య (55) మృతి చెందాడు. పెంటయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పెంటయ్య గత రెండేళ్ల క్రితం ఇంటి నిర్మాణానికి చేసిన అప్పు రెండేళ్లు దాటిన తీరకపోవడంతో తరచూ బాధపడే వాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి ఇంటికి రాకపోవడంతో కుమారుడు మహేష్ పొలం వద్దకు వెళ్లి చూడగా పెంటయ్య పురుగుల మందు తాగి కింద పడి ఉన్నాడు. మహేష్ వెంటనే మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

నవతెలంగాణ
మనుషుల తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 15 డిసెంబర్ 2024 | www.navatelangana.com

క్రిస్మస్ వేడుకలను 4 నియోజకవర్గాల్లో నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



క్రిస్మస్ వేడుకలను సాంప్రదాయ బద్దంగా జిల్లాలోని 4 శాశనసభ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ క్రిస్టియన్ సంఘాలకు సూచించారు. జిల్లాలో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై శుక్రవారం ఐడీఓసీ సమావేశం మందిరంలో మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ వేడుకల నిర్వహణకు ప్రతి నియోజకవర్గానికి రూ.2 లక్షలను అందజేశారన్నారు.ఈనెల 25వ తేదీ కంటే రెండు మూడు రోజుల ముందుగానే, ప్రజా ప్రతినిధులను సంప్రదించి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిది

నవతెలంగాణ-సిద్దిపేట



రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒకరిది అని హ్యూమన్ రైట్స్ ఎన్జీవో ప్రజాహిత మానవ పరిరక్షణ కమిటీ అనుబంధ సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలో నూతన కమిటీని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనము ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సంఘం జిల్లా చైర్మెన్‌గా రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గా హరిదాస్, జనరల్ సెక్రటరీగా హరి ప్రసాద్ చారి, సెక్రటరీగా శ్రీనివాస్ గౌడ్, పరశురాం, కోశాధికారిగా రామచంద్రం, మహిళా కమిటీ చైర్మన్ గా రజిని, వైస్ చైర్మన్ గా ప్రసన్నలను నియమించినట్లు తెలిపారు. మీరు ప్రతి ఒక్కరూ మీ చుట్టూ ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమేష్, డైరెక్టర్ బిక్షం, సెక్రటరీ అశోక్, జనరల్ సెక్రటరీ దుర్గారావు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

16న క్రాస్ కంట్రీ జిల్లా ఎంపికలు

నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక మైదానంలో 16న ఉదయం 6 గంటలకు అండర్ 16 ,18,20, ఓపెన్ విభాగాల్లో 2, 4, 6, 10 కిలోమీటర్ల పరుగు పోటీల బాల, బాలికలకు, స్త్రీ, పురుషులకు వేరువేరుగా జిల్లా ఎంపికలు ఉంటాయని సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోళ్ళ వెంకటస్వామి గౌడ్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఆసక్తి గలవారు పుట్టిన ధ్రుపత్రం తీసుకొని రావాలని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22న నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు నిశంక్ గౌడ్ 8501977079, లీలా ఆనంద్ 9666020322 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకులాల హాస్టల్ విద్యార్థులకు కాస్మటిక్, డైట్, మెస్ చార్జీలను పెంచినట్లు తహసీల్దార్ రహీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన కాస్మోటిక్ చార్జీల ప్రకారం నేటి నుంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరింత అందుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, ఎంపీవో వీరారాజు, ప్రిన్సిపల్ గణేష్, పిడి ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఏడీఈ సీహెచ్ గంగాధర్

నవతెలంగాణ-దుబ్బాక

విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా దుబ్బాక మండలం రగోత్తంపల్లి 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని ధర్మాజీపేట, ఆకారం, రఘోత్తంపల్లి, గోసాన్ పల్లి, ఎనగుర్తి, బొప్పాపూర్ గ్రామాలకు ఈ నెల 15న ఉదయం 10 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుబ్బాక విద్యుత్తు ఏడీఈ సీహెచ్ గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోదారులు సహకరించాలని కోరారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా కళ్ళెపు భవాని

నవతెలంగాణ-మర్కుక్



సామజిక సేవలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ రంగంలో ఉన్న కళ్ళెపు భవానిని సినీ ఆటో గ్రాఫీ సెన్సార్ బోర్డు సభ్యురాలుగా శుక్రవారం నియమిస్తు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. సినిమా ఆటో గ్రాఫీ యాక్ట్‌ను పాటిస్తూ విధులు నిర్వహిస్తానని తెలిపారు. రెండేళ్ల పాటు సెన్సార్ బోర్డు సభ్యరాలుగా కొనసాగనున్నారు. శనివారం జైన్ వేర్ హౌజ్ చైర్మెన్ కళ్ళెపు నవీన్ రావు, బీఆర్ఎస్ సీనియర్ సి.హెచ్ రాజేశ్వరరావు, (రాజు రావు) కళ్ళెపు భవాని సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఇటీవల జిల్లా ఉత్తమ పంచాయతీ అధికారిగా అవార్డు అందుకోవడంతో అతన్ని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, నాయకులు పుల్లూరి రాజు, నరేష్, తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో టోర్నమెంట్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో గత నెల రోజులుగా ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మెన్ చేన్ రాజ్ కృష్ణ అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం ఎర్రవల్లి, సింగాటం జట్టులు ఫైనల్ తలపడగా ఎర్రవల్లి జట్టు విజేతగా నిలిచింది. సింగాటం జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జగదేపూర్ పీఏసీఏస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు హజరై బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తుమ్మ కృష్ణ, ఇటిక్యాల ఎంపీటీసీ బింగి భాస్కర్, చేబర్తి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, సీనియర్ క్రీడాకారుడు మెదక్ లాటి సాయికుమార్, క్రీడాకారులు, తదితరులున్నారు.

రేబర్తిలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేపర్తి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రజా పాలనలో దరఖ నస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య మాజీ సర్పంచ్ శివయ్య నాయకులు పుల్లూరి రాజు, నరేష్, రాజు, పాల్గొన్నారు.

పారా మిలిటరీ కానిస్టేబుళ్లుగా నంగునూరు యువకులు

నవతెలంగాణ-నంగునూరు




కేంద్ర పారా మిలిటరీ కానిస్టేబుళు గా నంగునూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఎంపికయ్యారు. నిన్న విడుదల చేసిన ఫలితాల్లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కీర్తి చందు, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పోలెబోయిన సందీప్ ఎంపికయ్యారు. తాజా, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్థులు ఎంపికైన యువకులను అభినందించారు. వీరి స్ఫూర్తిని యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-మిరుదొడ్డి




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లలో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్/కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి మండలంలోని అల్వాల్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సంద ర్శించి గురుకుల విద్యాలయం లో పరిస రాలు, తరగతి గదులు, సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారన్నారు. కొత్త డైట్ ప్రకారం రోజు వారిగా మెనూ రూపొందించడం, ఉదయం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ను మెనూ ప్రకారం మాంసాహారంను నిర్ణిత రోజుల్లో పరిశుభ్రంగా వండి విద్యార్థులకు అందించడం జరుగు తుందని అన్నారు. దీని పర్యవేక్షణ కొరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని వేయడం జరిగిందని ఆ కమిటీతో పాటు మండల ప్రత్యేక అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తారని అన్నారు. విద్యార్థులు, పేరెంట్ కమిటీలతో సమస్యల పై చర్చించి నివేదికలి స్తారన్నారు.అనంతరం వెంకటయ్య మాట్లా డుతూ గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసే దిశగా అధికార యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో గురుకులాల సందర్శన చేపట్టారన్నారు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా 25 గురుకులాలను సందర్శించి రిపోర్ట్‌ను ప్రభుత్వానికి అందించామన్నారు. డైట్ ఛార్జిల పెంపుతో విద్యార్థు లకు మరింత నాణ్యవం తమైన ఆహారం అందు తుందని అన్నారు. ఈ గురుకుల పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి గురుకుల సంస్థ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లుతానని, విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి , తహసీల్దార్ హరికృష్ణ, ఎంఇఓ ప్రవీణ్ కుమార్, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రఘునందన్ రావు, సుకూరి లింగం, తోట అంజిరెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు మల్లేశం, ఎద్దు నరేందర్, అశోక్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

సలహా మండలి నియామకాన్ని పున: సమీక్షించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 21ని పున్హ సమీక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ జీవోలో ఐదుగురు కార్మిక సంఘాల తరపున, ఐదుగురు యాజమాన్యాల తరపున, ఇద్దరు స్వతంత్రుల తరపున మొత్తం 12 మంది అభ్యర్థులతో కమిటీ వేసిందన్నారు. ఈ కమిటీలో ఐఎన్ టీయూసీ ఏఐటీయూసీ కార్మిక సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించి మిగతా కార్మిక సంఘాలను విస్మరించి కమిటీ వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కేంద్ర కార్మిక సంఘంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను, కార్మికుల హక్కుల రక్షణ కోసం అనేక పోరాటాలను నిర్వహిస్తున్న సీఐటీయూ కార్మిక సంఘంకు, ఇతర కార్మిక సంఘాలకు కమిటిలో చోటు కల్పించకుండా కమిటీ వేయడాన్ని సీఐటీయూ తరపున నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు దఫాలుగా కనీస వేతనాల సలహా మండలి నియామకంలో సీఐటీయూకు ప్రాతినిధ్యం వుండేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పట్ల కార్మిక సంఘాల పట్ల వారి వైఖరిని మార్చుకొని సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

15న సిద్దిపేటలో జరిగే పీపుల్స్ కాన్ఫరెన్స్‌కు తరలిరండి

- గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి.సూర్యకిరణ్



నవతెలంగాణ-సిద్ధిపేట

ఈ నెల 15న సిద్దిపేట విపంచి కళా నిలయంలో గద్దర్ పౌండెషన్ అధ్వర్యంలో జరిగే పీపుల్స్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జీవి.సూర్య కిరణ్ తెలిపారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం పది గంటలకు జరిగే ప్రజా మహసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. గద్దరన్న సాహిత్యంను ప్రజలలోకి తీసుకవెళ్ళుతున్నమ న్నారు. ప్రజలే గద్దరన్న వారసులన్నారు. మహసభకు ముఖ్య అతిథి ఎమ్మెల్యే హరిశ్‌రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మెన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మెన్ నందిని సిధారెడ్డి, కవి, గాయకులు దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొం టారని తెలిపారు. ఈ మహసభలో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం, తరగని గని, లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను ఆవిష్కరించనున్నామన్నారు. ఈ మహసభను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత, బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు డాక్టర్ జి.పాపయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు జి.సత్త య్య, సినియర్ జర్నలిస్టు ఆసశ్రీ రాములు, ఉపాధ్యాయ సంఘం నేత ఆస లక్ష్మణ్ ,డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, గొల్ల కాపరుల సంక్షేమ సంఘం నేత పొచబొ యిన శ్రీహరి యాదవ్, దళిత కవి భీమ సేన, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్, పాల్గొన్నారు.

23 నుంచి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

- హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

23 నుంచి 25 వరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహాసభల స్వాగత సమితి చైర్మెన్ తాటిపల్లి అశోక్ అన్నారు. శనివారం ఆయన తన కమిటీ సభ్యులతో విలేకరులతో మాట్లాడుతూ ఏబీవీపీ నేడు 50 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. ఏబీవీపీ మూడు రాష్ట్రాల (కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ) క్షత్రియ సంఘటన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యారంగ సమస్య లపై, దేశ సమస్యలపై, సామాజిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేటలో 2009లో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు జరిగాయనీ, ఇప్పుడు మళ్లీ ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలకు సిద్దిపేట వేదిక కానుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతి థిగా వచ్చి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లో స్కాలర్షిప్, రియింబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేయిం చడానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభల స్వాగత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు మొక్కలను నాటాలి

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్
- రెసిడెన్షియల్ పాఠశాలల మెనూను ప్రారంభించిన కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచ వ్యాప్తంగా కాలుష్యం అనే సమస్య బాధిస్తుం దని, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ విద్యార్థు లకు సూచించారు. శనివారం మైనారిటీ బాలికల రెసిడె న్షియల్ స్కూల్‌లో న్యూ కామన్ డైట్ మెనూను కమిషనర్ ప్రిన్సిపా ల్ జ్యోస్నా దేవితో, మహాత్మా జ్యోతి బాపులే వెనకబ డిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలోను ప్రిన్సిపల్ శ్రీల తతో కలిసి కమిషనర్ ప్రారంభించారు. వంట మార్గ దర్శకా లు, సరఫరాల సదుపాయాలు, నిల్వ నిర్వహణ, వంటగది యొక్క ప్రామాణిక నిర్వహణ మార్గదర్శకాలు, వంట గదికి సంబంధించిన హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరి సరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి, హానికర చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ఆట, పాటలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువు నీటి కాలువలకు మరమ్మత్తులు చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



ఎల్లమ్మ చెరువు నీటి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెరువు కింద 2 తూముల ద్వారా రెండు ప్రధాన కాలువల్లో పెద్ద ఎత్తున కలుపు మొక్కలు, కాలువలకు గండ్లు పడటం జరిగిందన్నారు. ఇట్టి ప్రధాన కాలువలకున్న లింకు కాలువ లు కూడా కలుపు మొక్కలతో అధ్వానంగా మారింద న్నారు. రైతులు తాత్కాలికంగా నారు పోసుకుని పంటలు పండిం చుకోవాలనుకుంటే కాలువల్లో ఉన్న పూడిక తీయ లని, రైతులు సొంతంగా డబ్బులు పెట్టి కాలువలు తీసే పరిస్థితి లేదన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు తగిన ప్రణాళి కలతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. మంత్రి ఇలాకాలో ఈ యాసంగి పంటకు రైతులు దూరమయ్యే పరిస్థితులు కనబ డుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల మర మ్మత్తులో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే బీఎస్పీ పార్టీ పక్షాన రైతులతో ఆందోళనకు సిద్ధమని హెచ్చరిం చారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రాజు, జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, మారిశెట్టి సుధాకర్, పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండలాధ్యక్షులుగా రాంగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు




ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల అధ్యక్షులుగా ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు), ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి కర్ణాకర్ రెడ్డి (ప్రాథమిక పాఠశాల ఘనపూర్) ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, సెక్రటరీగా ఎల్లం ని నియమి స్తూ పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పి. జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి సమ్మయ్యలు నియామక ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన నంగునూరు మండల శాఖను పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గో వర్ధన్ రెడ్డి, రాష్ట్ర సెక్ర టరీ పాకాల మల్లేశం, జి ల్లా అసోసి యేట్ అధ్య క్షులు భోగ నరేశ్, జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యామ రాజు, మండలంలోని ఉపాధ్యాయులు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతులందరికి రుణమాఫీ చేయాలి
- మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని, రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాజీ ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హామీలన్నీ అమలు చేయకుండా ఏడాది పాలన సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ అంటే , కాంగ్రెస్ పార్టీ రూ.2లక్షల రుణమాఫీ, గత ప్రభుత్వం రైతు బంధు ఏడాదికి ఎకరాకు రూ.10 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ప్రకటించి రైతులను నమ్మించి ఓట్లు వేయించుకొని గెలిచి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదన్నారు. రైతులందరికీ రూ 2 లక్షల రుణమాఫీ చేయాటానికి రూ.60 వేల కోట్ల మాఫీ చేయాల్సి ఉండగా నేటికి పూర్తి కాలేదన్నారు. రూ.2 లక్షల పైన ఉన్న రైతులు డబ్బులు చెల్లించి ఎదురు చూపులు చూస్తున్నారన్నారు. రైతు కంట నీరు రాష్ట్రానికి , ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలికారు. రైతు భరోసా నేటికి అమలు చేయలేదని ఆరోపించారు. వానాకాలం, యాసంగి రెండు దపాల రైతు భరోసా వేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు మార్చుకుని ఇచ్చిన హామీలన్నీవ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ మత్తులో తూగుతున్న పల్లెలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఒకప్పుడు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రణవిల్లిన పల్లెలు నేడు డ్రగ్స్ మత్తులో తూగుతున్నాయని రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి, సిద్దిపేట అర్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ సమాజానికి హానికరమని, మహమ్మారిని తరిమి కొడితే దేశానికే శ్రేయస్కారం అన్నారు. మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఆ రన్‌లో యువతతో పాటు చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడు తూ, నేటి యువత డ్రగ్స్ మహమ్మారి ఉచ్చులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. డబ్బులు పెట్టి డ్రగ్స్‌ను వాడుతూ చావును కొని తెచ్చుకుం టున్నారన్నారు. మత్తు మానవ సమాజానికి మంచిది కాదని, ప్రతి గ్రామం డ్రగ్స్ రహిత గ్రామంగా మార్చాలని ఉద్దేశంతో పల్లెల్లో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాలను చేపట్టార న్నారు. అనంతరం టూ కే రన్ పూర్తి చేసిన వారికి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, బాలరాజు, లింగం, భూపాల్ రెడ్డి, యాదగిరి, బాల్ నరసింహులు, అంజిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీని నెరవేర్చాలి

- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ముందు శనివారం ధర్నా చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనంతో పాటు వారి క్రమబద్ధీకరణ హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేతకానిపక్షంలో సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పడని మండిపడ్డారు. సర్వ శిక్షణ ఉద్యోగస్తులు సమ్మెలు చేయడం కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తరపున పూర్తి సంఘీభావం ఉద్యోగస్తులకు ఉంటుందని భరోసాని ఇచ్చారు. కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, సర్వ శిక్ష అభియాన్ సంఘ అధ్యక్షులు బాలకృష్ణ, కర్ణాకర్, నవీన్ కుమార్, ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.

మూఢనమ్మకాలు..అపోహాలే..

- గూడెంలో పోలీస్ కళాబృందం కనువిప్పు



నవతెలంగాణ-బెజ్జంకి

మూఢనమ్మకాలు అపోహాలేనని అనారోగ్య సమస్యలు తలెత్తితే వైద్యులను సంప్రదించాలని పోలీస్ కళాబృందం సభ్యులు ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో ప్రధాన చౌరస్తా వద్ద ఎస్ఐ సూచన మేరకు పోలీస్ కళాబృందం అధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. మూఢ నమ్మకాలు,సైబర్ నేరాలు, మత్తుపదార్థాల, సామాజిక మాధ్యమాల వినియో గం వల్ల కలిగే అనర్థాలపై కళాబృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ ఐక్యమత్యంతో మెలు గుతూ గ్రామాభివృద్ధిలో భాగాస్వాములవ్వాలని బృందం సభ్యులు సూచించారు. పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సురభిలో పేషెంట్స్‌కు దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో ఉన్న సురభి మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో శనివారం పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన మహేందర్ వర్మ పేషెంట్లకు, వారి సహాయకులకు ఉచింతగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో హాస్పటల్లో చికిత్స పొందే వారు వారి సహాయకులుగా ఉన్నవారు చలితో ఇబ్బందులు ఎదుర్కొంటారన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. దుప్పట్లతోపాటు పళ్ళను కూడా పంపిణీ చేసి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్స్, వారి సహాయకులు మహేందర్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సురభి హాస్పిటల్ సిబ్బంది, పీఆర్వో పరశురాములు, స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 15 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కవులు నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలి

-తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో డా. ఉదారి నారాయణ కవిత్వం, మళ్ళీ మనిషిలోకి, పురస్కార ప్రదానం, స్వాతి దేవర, స్వాతి చినుకులు కవితా సంపుటి ఆవిష్కరణ, కవిసమ్మేళనం శనివారం ప్రెస్ క్లబ్ సిద్దిపేటలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా, కవులు వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును మాత్రమే దృష్టిలో ఉంచుకొని కవిత్వం వ్రాయాలని సూచించారు. నిరంతరం ప్రజాపక్షం వహించాలని సూచించారు. గత దశాబ్ద కాలంగా వెన్నెల సాహితీ సంగమం ఎందరో కొత్త కవులను ప్రోత్సహిస్తూ, సాహితీ ప్రపంచానికి పరిచయం చేయడం గొప్ప విషయమని డా. ఉదారి నారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో కవులు వంగర నరసింహారెడ్డి, పర్కపెల్లి యాదగిరి, గాలిరెడ్డి, రాంచంద్రరావు, మహమూద్ పాషా, అశోకరాజు, స్రవంతి మహిపాల్, పిడిశెట్టిరాజు, మోర మోహన్, ఉమాశంకర్, శ్రీధర్, సుధాకర్, బొల్లారం బాబన్న తదితరు పాల్గొన్నారు.

ఉప మార్కెట్ యార్డుల పరిరక్షణకు ప్రణాళికలు

-ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ
-ఏఎంసీ పాలక వర్గ సమీక్ష సమావేశం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలోని ఉప మార్కెట్ యార్డుల పరిరక్షణకు ప్రణాళికలు చేపట్టను న్ననట్టు ఏఎంసీ చైర్మెన్ పులిక్రిష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ యందు ఆయన పాలక వర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నేరువరం మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డ్ పరిరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయడానికి పాలక వర్గ సభ్యులు సుముఖత వ్యక్తం చేసినట్టు ఆయన తెలిపారు. మార్కెటింగ్ కార్యదర్శి వెంకటయ్య, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, బోనాల మల్లేశం, మచ్చ కుమార్, పుల్ల పోచయ్య, నల్ల చంద్రారెడ్డి, మాతంగి అనిల్, నర్సయ్య, కనుకయ్య, చాడ మౌనిక, కృష్ణారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు పోలీస్ స్టేషన్‌ను హుస్నాబాద్ ఏసీపీ సతీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా సిబ్బంది యొక్క గ్రీవెన్స్ తెలుసుకున్నట్లు తెలిపారు. గత ఏడాది నుంచి జరిగిన కేసుల వివరాలు తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ ఎల్ శ్రీను, మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, ప్రొబేషనరీ ఎస్సై సౌజన్య, ఏఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యాదవ చైతన్యానికి పాటుపడాలి



నవతెలంగాణ-సిద్దిపేట

యాదవులు విద్యతో పాటుగా, ఆర్థికంగా ఎదిగేం దుకు యాదవ విద్యావంతులు కృషి చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు గొర్రె మల్లికార్జున్ యాదవ్ అన్నారు. సిద్దిపేట యాదవ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో యాదవులు ముందుకు సాగేందుకు యాదవ ఉద్యోగులు, యువకులు కృషి చేయాలని, రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న యాదవులకు అనేక అభివృద్ధి పలాలు ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం యాదవ్, బైరి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా 649 కేసులు పరిష్కారం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 649 కేసులు పరిష్కారమైనట్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముగంటి తరణి తెలిపారు. క్రిమినల్ -42, డ్రంక్ అండ్ డ్రైవ్-239, ఈ పెట్టీ కేసులు-327, బ్యాంకు -31 కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. కక్షిదారుల నుంచి మంచి స్పందన లభించిందని, ఇందుకు కృషిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-సైబరాబాద్ డీసీపీ నరసింహ



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడం శుభపరిణామని సైబరాబాద్ డీసీపీ నరసింహ అన్నారు. శనివారం రాంపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో కొత్త మెనూ ప్రారంభించారు. పాఠశాల పరిసరాలను, వంట సరుకులను, పరిశీలించారు. తల్లిదండ్రులను, విద్యార్థుల తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం మంచి భోజనం అందించేందుకు డైట్ చార్జీలు పెంచి మంచి ఆలోచన చేసిందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం మంచి భోజనాలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ ఎస్కే లతీఫ్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ నరసయ్య తదితరులున్నారు.

అప్పుల బాధ తట్టుకోలేక ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దుబ్బాక

అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు పట్టణంలోని 15వ వార్డుకు చెందిన ఎనగందుల తిరుపతి (53) దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి నుంచి 23 ఏళ్ల కిందట దుబ్బాకకు వలస వచ్చాడు. పలువురి వద్ద అప్పులు చేసి ఎలక్ట్రిక్ ఆటో కొనుక్కుని కోడిగుడ్ల వ్యాపారం చేస్తూ నూతనంగా ఓ ఇంటిని కొన్నాడు. కొంతకాలంగా వ్యాపారం సరిగా లేకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేదని మానసికంగా కృంగిపోయాడు. శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు. దుబ్బాక నుంచి మల్లాయిపల్లికి వెళ్లే రోడ్డులో ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. శనివారం ఉదయం అటుగా వెళుతున్న స్థానికులు, రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య శివలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-తొగుట

ప్రమాదవశాత్తు గాయాల పాలైన బాధితున్ని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. శనివారం మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రమాదవశాత్తు, గాయాలైన విషయం తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాన్ని శనివారం గజ్వేల్ పట్టణంలో గుంటుకు శ్రీనివాస్ సోదరుడు గుంటుక గోపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులు గుండె ధైర్యంతో ఉండాలని ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, నాయకులు రాములు, సురేష్ తదితరులున్నారు.

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో చెరుకు



నవతెలంగాణ-తొగుట

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ వేముల ఘాట్ గ్రామంలో కాన్గల్ పీఏసీఎస్ డైరెక్టర్ ఎర్రన్న గారి శ్రీనివాస్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గం కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం స్వామి, గ్రామస్తులు తదితరులున్నారు

గురుకుల విద్యార్ధులకు నూతన డైట్ మెనూ ప్రారంభం













నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఎస్సీ,బీసీ వసతి గృహాల్లో నూతన డైట్ మెనూ ప్రత్యేకాధికారి వరదారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ మంజులతో కలిసి శనివారం ప్రారంభించారు. వసతి గృహాల్లోని వంటగది, సరుకుల నిల్వ గదులను అధికారులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వాదేశానుసారం విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన బోజనం అందించాలని వరదారెడ్డి వసతి గృహాల అధికారులకు సూచించారు.

సిద్ధిపేట : హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని, విద్యార్థులు మాత్రం చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా రాణించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలోని 14వ వార్డ్‌లో బీసీ సంక్షేమ హాస్టల్‌లో కొత్త డైట్ మెనూను ఆయన, సీనియర్ నాయకులు ఆలకుంట మహేందర్, వార్డెన్‌లు సత్యనారాయణ, మల్లేశంలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సమకూర్చుతున్నారని విద్యార్థులు ఎలాంటి అపోహ పెట్టుకోవద్దని అన్నారు. గత ప్రభుత్వంలో 3 నుంచి 7 తరగతి వరకు రూ.950, ఇప్పుడు రూ.1330, గత ప్రభుత్వంలో 8 నుంచి 10 తరగతి వరకు రూ.1100, ఇప్పుడు రూ.1540, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు గతంలో రూ.1500 ఇప్పుడు రూ.2100 చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యకమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సంపతి సందీప్, అనిల్, రఘు పాల్గొన్నారు.

నంగునూరు :రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లల్లో నూతన మెనూ విధానాన్ని ప్రవేశపెట్టడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా పంచాయతీ అధికారి, నంగునూరు మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి అన్నారు. హాస్టళ్లలో పిల్లల ఎదుగుదలకు ఈ నూతన మెనూ విధానం ఎంతగానో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని పాలమాకుల ఎస్సీ బాలుర హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తహసీల్దార్ జి.సరిత, ఎంపీడీఓ బి.లక్ష్మప్పలతో కలిసి నూతన మెనూ విధానాన్ని ప్రారంభించారు. గట్లమల్యాల బాలికల వసతి గృహంలో ఎంపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అంతకు ముందు హాస్టల్లో గదులను, స్టోర్ రూం, వంట గదిని వారు పరిశీలించారు. పలు అంశాలపై హాస్టల్ వార్డెన్ బి.గణేష్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైట్ చార్జీలను, కాస్మోటిక్స్ చార్జీలను మెరుగుపరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని హాస్టళ్లల్లో ఒకే డైట్ మెనూ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారి భావి తరాలకు బంగారు బాటలు వేసుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయసూర్య, పంచాయతీ కార్యదర్శి అనిత, నాయకులు పంగ కుమార్, రంగు అశోక్, పరమేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే రాష్ట్ర ప్రభుత్వం లంచ్ కామన్ డైట్ మెనూ ప్రారంభించిందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం లింగరాజు పల్లి బాలుర పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై పెట్టే ఖర్చు భవిష్యత్తుపై పెట్టుబడి అన్నారు. మెస్ మెనూలో బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ డిన్నర్ ఉంటుందన్నారు. వారం రోజుల్లో ఐదు రోజులు కోడి గుడ్డు పెట్టాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన మార్పులు తీసుకొచ్చి విద్యా ప్రమాణాలను పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, ఎంజేపీ ప్రధానోపాధ్యాయులు స్వప్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస్, పాల్గొన్నారు

కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఓ విద్యార్థి తల్లి ఆవేదన..పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు, కరువయ్యాయని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, డైనింగ్ హాల్స్ భవనాలు సరిగా లేక, చలికి విద్యార్థులు జంకుతున్నారు. మా కొడుకు ఐదు ఏండ్లు ఇదే పాఠశాలలో చదువుతున్నాడని సౌకర్యాలు సరిగ్గా లేవని మాతో తెలిపారని ఆవేదన వ్యక్తం చేసింది.

మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకులాల్లో విద్యార్థులు చదువుకుంటూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జీవితంలో ఉన్నతంగా జీవించాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని సూపరిండెంట్ జైపాల్ రెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్రవంతి అన్నారు. శనివారం మండలంలోని శేరిపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో నూతన డైట్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో విద్యార్థుల కోసం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం, మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. నూతన మెనూ ప్రకారం భోజనం అందిస్తారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కరుణ ప్రియదర్శిని, ఉపాధ్యాయులు సుమతి, స్నేహలత, స్వర్ణలత, కరుణ, రజిత, మహారాజ్, ఇందిరా, రేఖ, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న "కామన్ డైట్" కార్యక్రమాన్ని దుబ్బాక మండలం హబ్సిపూర్‌లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నేటి నుంచి ఒకే రకమైన ఫుడ్ మెనూను అందించడం జరుగుతుందన్నారు. కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పలువురు పాల్గొన్నారు.

గజ్వేల్ : హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేకమైన మెనూ ప్రారంభించినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కొత్త పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు రెండుసార్లు మాంసాహారాలు, నాలుగు సార్లు గుడ్లు వడ్డిస్తారు, మిగతా రోజులు ఉడికించిన కోడిగుడ్లు, ఎగ్ ఫ్రై పెట్టనున్నట్లు తెలిపారు. కిచిడి, చపాతి, ఇడ్లీ వడ పూరి బోండా పులిహారతో పాటు రాగి జావా ఇస్తారని, ఒక్కొక్క వారానికి ఒక్కొక్క మెనూ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అంతేకాకుండా బ్రేక్ టైంలో పండ్లు మిల్లెట్ బిస్కెట్లు ఇస్తామన్నారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు.

ప్రభుత్వంపై చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రభుత్వంపై అవగాహన లోపంతో అర్థరహితమైన ఆరోపణలు చేస్తూ, తెలంగాణ అమరవిరుల, ఉద్యమకారులు, కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన నందిని సిధారెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డీ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ అసెంబ్లీ క్యాంప్ ఆఫీసులో విలేకరులతో ఆయన మాట్లాడుతూప్రభుత్వం పురస్కారం ఇస్తాను అంటే తిరస్కరించాననీ లేని గొప్పలు చెప్పుకొనే నందిని సిధారెడ్డి, అసలు మీకు పురస్కారం రాకపోయినా పబ్లిసిటీ కొరకు, కేసీఆర్ మెప్పుకొరకు చేస్తున్న ఈ కుప్పి గంతులు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటుందన్నారు. రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులకు ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా రూ.కోటి నగదుతో పాటు ఘనంగా సత్కరించడాన్ని ఓర్వలేక వారు అమ్ముడు పోయారని చిల్లర మాటలు మాట్లాడడమే కాక, ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం పై ఆరోపణలు అర్థరహితం అని అన్నారు. ఆరోపణలు బంద్ చేసి, చిల్లర మాటలు తగ్గించి, కవిగా, రచయితగా తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మాటలు, పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పూజల గోపి కృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ వైస్ చైర్మెన్ ఖాళీమొద్దీన్, నాయకులు జనార్ధన్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య మల్లికార్జున్, చెన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేసుల పరిష్కారంకు లోక్ అదాలత్ సరైన వేదిక

- రాజీయే రాజమార్గము





నవతెలంగాణ-సిద్ది పేట

క్షణికావేశంలో చేసిన తప్పులను, పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్ సరైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకసారి లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే మళ్లీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని చెప్పారు. నవీన్ కుమార్, లాస్యలు దండలు మార్చుకొని, రాజి పడ్డారు. జాతీయ లోక్ అదాలత్‌లో 5480 క్రిమినల్ కేసులు, 27 సివిల్ కేసులు, 10 మోటారు ప్రమాద కేసుల్లో రూ 1,09,95,000/ పరిష్కరించడం జరిగింది. అలాగే 36 బ్యాంకు కేసులు సెటిల్ అయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ స్వాతి రెడ్డి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి చందన, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావని యాదవ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 896 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మెన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రసిక్యూటర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లిన కారు

- ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ-కొండపాక

అతివేగం, అజాగ్రత్తగా వెళ్తున్న కారు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన సంఘటన కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే హైదరాబాదు నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు మెదక్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రాజీవ్ రహదారిపై రోడ్డుకు అటువైపు దూసుకెళ్లి హైదరాబాద్ వైపు వెళ్తున్న స్కూటీని ఢీ కొట్టి చెట్ల పొదల్లో పడింది. దాంతో స్కూటీ పై ఉన్న శ్రీనివాస్ అశ్వినీలకు, కారులో ప్రయాణిస్తున్న జితిన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారులో మరో ముగ్గురు ఉన్నారు వారికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని హెచ్ కె ఆర్ అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-సిద్ది పేటఅర్బన్

నిషేధిత మత్తుపదార్థమైనటువంటి ఆల్ప్రజోలంను రైడ్స్‌లో స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మర్ఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొవిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిద్దిపేట శ్రీనివాస్ మూర్తి ఆదేశానుసారం శుక్రవారం సాయంత్రం సిద్దిపేట పట్టణ శివారులోని కిష్టసాగర్ రోడ్డులో గడ్డమీది రాజాగౌడ్ అనే వ్యక్తి రెండున్నర కిలోల మత్తుపదార్థంను తరలిస్తున్నాడన్న సమాచారంతో అక్కడకు చేరుకుని అతన్ని పట్టుకుని అల్ప్రాజోలంను సీజ్ చేసినట్లు తెలిపారు. దానీ విలువ రూ.25 లక్షల వరకు ఉంటుందని, మరో నిందితుడు మర్పల్లి అర్జున్ గౌడ్ పరారీలో ఉన్నాడని, ఈ కేసుతో సంభంధం ఉన్న మరో వ్యక్తి చెపురి నర్సింలు గౌడ్ అనే వ్యక్తి బోధన్ జైల్‌లో మరొక కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడని తెలిపారు. పట్టుబడ్డ నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు తెలిపారు. ఈ రైడ్ లో డీటీఎఫ్ సీఐ కె. శ్రీధర్, ఎస్ఐలు సరిత, విజయ్, కిరణ్, చెన్న గౌడ్, రవీందర్, స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరేస్తాం

- పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నర్సారెడ్డి నాయకత్వంలో ప్రస్తుతం ఉన్న 20 వార్డులో ప్రధాన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పెండింగ్ పనులను కూడా ఎన్నికల నాటికి పూర్తి చేయిస్తారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ విజయం ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో రైతులకు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగడానికి కృషి జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసే ప్రయత్నంలో ఉన్నారని ఇప్పటికే ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత గ్యాస్ తదితర పథకాల అమలు జరుగుతున్నాయన్నారు. వృద్ధులకు, వితంతులకు పింఛన్ పెంపు కూడా చేస్తారని చెప్పారు.

ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైన దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పురోహితులు నంద బాల శర్మ, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గురుస్వామి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని దత్తాత్రేయ స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు. గానుగాపూర్‌లో వెలసిన దత్తాత్రేయ స్వామి మాదిరిగా గజ్వేల్ లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి కొలువై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, యువ నాయకుడు ఎన్‌సీ సంతోష్, బచ్చు రవీందర్, నారాయణరెడ్డి, కూరగాయల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో

దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించినట్లు జాతీయ అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దత్త అని పలికిన, స్మరించిన వెంటనే సంతుష్టి చెంది అనుగ్రహించే స్వామి దత్తాత్రేయ స్వామి అని అన్నారు.

పాపయ్యపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే సానుకూలత

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామం పాపయ్యపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ తెలిపారు. శనివారం పాపయ్యపల్లి, మండల కేంద్రంలో డబుల్ ఇండ్ల వద్ద పర్యటించి నెలకొన్న సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యేకు తెలిపినట్టు నాయకులు తెలిపారు. నాయకులు రొడ్డ మల్లేశం, జెల్లా ప్రభాకర్, మాజీ సర్పంచ్ నర్సయ్య పాల్గొన్నారు.